
# ముగింపు

-నగేష్



"ఎదిగివచ్చిన కొడుకులను స్నేహితుడిగా చూడాలి" అన్న దానిని అనుసరిస్తాడు పరంధామయ్య తన కొడుకు రాజేష్‌కు కొడుకులా కాక, తన స్నేహితుడిలా అన్ని విషయాలు చెపుతూంటాడు

పరంధామయ్యకు రాజేష్ అంటే ప్రాణం చిన్నప్పటినుంచీ, ఎంతో ముద్దుగా పెంచాడు అతడు కోరినవి దేనినీ కాదనలేదు అంత ప్రేమగా చూడడానికి కారణం బహుశ, రాజేష్ తల్లిలేనివాడు కావడమేనేమో !

కొడుకు కోరికల్ని దేన్ని కాదనలేదు కాలేజి దూరంగా ఉంది సిటీబస్సులు టైముకు రావడంలేదు అని స్కూటరు కొన్నాడు అతడు స్నేహితులతో అర్ధరాత్రివరకూ తిరిగినా, అంతలా తిరగకురా ! అన్నాడేగానీ, ఏనాడూ మందలించలేదు ఆఖరుకు బి కామ్ పరీక్షలో రెండు సబ్జెక్ట్‌లు తప్పినప్పటికీ, ఈసారైనా జాగ్రత్తగా చదువురా అన్నాడు అంతే !! అలాంటిది ఈనాడు తాను ఇలాంటి వార్త వినవలసివస్తుందని అనుకోలేదు అయినా తాను మొదట అతనిపై శ్రద్ధ వహించకపోవడమే ఇలాంటి పరిస్థితులు కల్పించింది అనుకొన్నారు

పరంధామయ్యగారికి రాజేష్‌మీద ఎన్నడూ లేనంత కోపం వచ్చింది ఈరోజు తాను ఎంత ముద్దుగా పెంచినా, వీడు ఇలా తయారయ్యాడేమిటా అని ఆలోచించారు కొంతసేపు ఈ విషయం అంతటికీ కారణం గంట క్రితం ప్రక్కవీధిలో ధనుంజయరావుగారు వారి అమ్మాయితోసహా వచ్చారు ఆయనతో తనకు కనీసం ముఖ పరిచయంకూడా లేదు అలాంటిది ఈయన వచ్చాడంటే, ఏమిటో అనుకొన్నాడు మర్యాదగా కూర్చోండి అని "ఏమిటి ఇలా వచ్చారు?" అని అడిగారు "నన్ను ధనంజయరావు అంటారండీ ! ప్రక్కవీధిలో ఉంటున్నాను ఈ అమ్మాయి నా కుమార్తె పల్లవి బి కాం సెకండియర్ చదువుతున్నాది" అంటూ తనను తాను పరిచయం చెసుకొన్నారు

ఆ అమ్మాయిని చూసారు పరంధామయ్యగారు అందంగా ఉంది ఆమె చేసిన నమస్కారానికి ప్రతి నమస్కారం చేస్తూ "నాతో ఏమైనా అవుసరం ఉన్నాదాండీ?" అన్నారు

"అమ్మాయి నాకు చెప్పిందండీ ! కానీ, నా ద్వారాకంటె ఆమె ద్వారానే జరిగిన విషయం వినడం మంచిదండీ" అన్నారు ధనుంజయరావుగారు

"ఏంటమ్మా చెప్పు" అన్నారు పరంధామయ్యగారు

జవాబుగా వెక్కుతున్న శబ్దం

"అరెరే ! ఏంటమ్మా ఏడుస్తున్నావు? చెప్పు పరవాలేదు" అన్నారు

పల్లవి చెప్పసాగింది

నేను సెకెండియర్‌కి ప్రమోట్ అయిన కొత్తలో మీ అబ్బాయి రాజేష్ రోజూ నా వెంట పడేవాడండీ ! ఏదో అల్లరి పెట్టడానికి అనుకొని, నేను ఏమీ అనేదాన్ని కాదండీ ! తర్వాత తర్వాత నాకు లెటర్స్ వ్రాసేవాడండీ నీవు లేకపోతే నేను బ్రతుకలేననీ తప్పక మా నాన్నగారితో చెప్పి, మన పెళ్ళి జరిపిస్తాననీ ఇంకా చాలా చాలా వ్రాసేవారండీ ! నేను అతని మాటలు నమ్మి, అతని ప్రేమలో పడ్డాను అతను అప్పుడుకూడా మా నాన్నగారితో చెప్పి, నిన్ను పెళ్ళి చేసుకొంటాను అంటూనే ఉన్నాడండీ ఆ నమ్మకంతోనే అతడు కోరిన "కోర్కె"ను తీర్చానండీ ! ఫలితం !! నాకు ఇప్పుడు గర్భం !! పెళ్ళి చేసుకోమంటే, "నిన్ను ఎవడు చేసుకొంటాడు? నేను చేసుకోవాలంటే ఇంకా చాలామంది ఉన్నారు నిన్ను మాత్రం చేసుకోను" అనేసి వెళ్ళిపోయాడండీ ! తర్వాత ఎన్నిసార్లు కలవడానికి ప్రయత్నించినా, తప్పించుకొని తిరుగుతున్నాడండీ' అని చెప్పింది పల్లవి రాజేష్ తనకు వ్రాసిన ఉత్తరాలను, తనతో కలిపి తీయించుకొన్న ఫోటోను ఆయనకు ఇచ్చింది

పరంధామయ్యగారు అంతా విని, అలా ఉండిపోయారు తనముందు ఎంతో చిన్న పిల్లాడిలా ఉండే రాజేష్ ఇంతవాడు అయ్యాడంటే ఆయనకు నమ్మశక్యం కావడంలేదు

'బాబూ ! ఏదో పరువుగా బ్రతుకుతున్న వాడిని మీరు నాకు మార్గం చూపెడతారని వచ్చాం" అన్నారు ధనుంజయరావుగారు గుడ్లనీరు కక్కుకుంటూ

"ఛ ఛ అంత మాట లెందుకండీ !

నేను మీకు న్యాయమైన మార్గం చూపెడతాను మీరేం దిగులు చెందకండి నేనే మీ ఇంటికి వస్తాను వీలుచూసుకొని'' అంటూ వాళ్ళను పంపించేసారు

ఆ విషయం జ్ఞాపకం వచ్చిన పరంధామయ్యగారు ఆ అమ్మాయి విషయం ఏం చెయ్యాలి ? ఆ అమ్మాయి జీవితానికి ''ముగింపు'' ఎలా ? అని ఆలోచించసాగారు రాజేష్ చేసిన పని విని ఆయనకు తన గతం జ్ఞాపకం వచ్చింది

ఆ రోజుల్లో అంటే పరంధామయ్యగారు చదువుతున్న రోజులలో, ఆయన రాజేష్‌లాగే జానకి అనే అమ్మాయిని ప్రేమించారు ఆ జానకి కూడా ఈయన ప్రేమను అంగీకరించడంతో, షికారు మొదలైనవి కొన్నాళ్ళ తరువాత రాజేష్‌లాగే తనూ తొందరపడ్డాడు ఫలితం జరగరానిది జరిగిపోయింది జానకికి గర్భం వచ్చింది తాను ఇంట్లో తన తండ్రిని అడిగాడు వివాహం చేసుకొంటానని కానీ, తన తండ్రి ఆచారాలు, కట్టుబాట్లు సాంప్రదాయాలు అనేసి, తను జానకిని పెళ్ళి చేసుకోవడానికి అంగీకరించలేదు జానకిని పెళ్ళి చేసుకొందామన్న కోరిక తనకు బలంగా ఉన్నా, అది తన తండ్రి కోపంలో కరిగిపోయింది తన నిస్సహాయతను తెలియచేస్తే జానకి ఏడుస్తూ వెళ్ళిపోయింది తర్వాత ఆమె తండ్రి గర్భం తీయిస్తానంటే వద్దని, దూరంగా ఉన్న మేనత్త వద్దకు వెళ్ళిపోయింది అక్కడ నవమాసాలు నిండిన తరువాత బాబును కని కన్నుమూసింది ఆ విషయం తెలిసిన తర్వాత తనకు ఉద్యోగం రావడంతో వాళ్ళ మేనత్తను బ్రతిమాలుకొని ఆ బాబునుతెచ్చుకొని పెంచుకున్నాడు ఆ బాబులోనే జానకిని చూసుకొంటూ, పెళ్ళి కూడా చేసుకోలేదు ఆ బాబు ఎవరో కాదు రాజేష్ ఆనాడు తను జానకిని పెళ్ళి చేసుకొని ఉండినట్లయితే ఈనాడు చక్కగా తల్లిచాటున పెరిగి ఉండేవాడు రాజేష్

ఆనాడు తాను ఎలాంటి తప్పు చేసాడో, సరిగ్గా అలాంటి తప్పే తన కొడుకు చేసాడు ఈనాడు జానకిలాంటి పరిస్థితి ఈ అమ్మాయికి కలుగనీయకూడదని, ఆమె గురించి ఒక నిర్ణయానికి వచ్చేసాడు

బూట్లు టకటక లాడించుకొంటూ, ఈల పాటతో వచ్చిన రాజేష్‌ను చూసి ఆయన వాస్తవంలోకి వచ్చారు గతం నుంచి

''ఎక్కడికి వెళ్ళావు రాజేష్ ?'' అడిగారు పరంధామయ్యగారు

''ఏంటి డాడీ కొత్తగా అడుగుతున్నావు?'' అన్నాడు రాజేష్ ఆశ్చర్యంగా

''ఎక్కడకు వెళ్ళావని అడుగుతున్నాను అంతేగానీ వెధవ ప్రశ్నలు కాదు''

''ఫ్రెండ్స్‌తో 'మార్నింగ్ షో'కి వెళ్ళాను''

# ము గిం పు

''మీ పరీక్షలు ఎన్నాళ్ళున్నాయి ఇంకా ?' కాస్త గద్దించి అడిగారు

''ఎల్లుండి నుంచే కదా !'' అన్నాడు రాజేష్

''ఇదేనా నీ చదువు ?'' అంటూ ఎగిరి పడ్డారు రాజేష్ మీద కోపంగా

'అదేంటి డాడీ ! అలా ఉన్నారు ?'' గాభరాగా అన్నాడు రాజేష్

''ఈసారి పరీక్ష తప్పితే మరి కట్టించేది లేదు ఈ రెండ్రోజులూ బయటకు కదిలితే, ఊరుకొనేది లేదు'' కోపంగా అని లోపలకు వెళ్ళిపోయారు

ఆ రోజు సాయంకాలం ధనంజయరావు గారింటికి వెళ్ళారు పరంధామయ్యగారు ఆయన సాదరంగా ఆహ్వానించారు ''చూడండి ధనంజయరావుగారూ ! అబ్బాయికి ఈ వారంలో పరీక్షలు అయిపోతాయి మరో నెల రోజుల్లో పెళ్ళి నిశ్చయం చేసాను పెళ్ళికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేసుకోండి అంతకంటే ఏమీ చెప్పలేను'' అన్నారు

'బాబూ ! మీరు నిజంగా '

'దేవుడినికాదు కొడుకు చేసిన తప్పును సరిదిద్దుకొంటున్నాను అంతే!'' అని వచ్చేసారు

ఈ నిర్ణయం ఆయనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది రాజేష్ పరీక్షలు అయిపోయాయి ఆయన రాజేష్‌ను ఎక్కడకూ కదలనీయడం లేదు పెళ్ళి మరో వారం రోజులు ఉందనగా, రాజేష్‌ను పిలిచి ''శుభలేఖ'' ఇచ్చారు చదవమని

''ఎవరికి డాడీ పెళ్ళి ?'' అన్నాడు కవర్ వంక చూస్తూ

''చదువు నీకే తెలుస్తుంది ' అన్నారు

''పరంధామయ్యగారి పుత్రుడు చిరంజీవి రాజేష్‌ను, ధనంజయరావుగారి కుమార్తె ''

''చదువు ఆగిపోయావేం ?'' అన్నారు పరంధామయ్యగారు

''డాడీ ! నా ఇష్టంతో ప్రమేయంలేదా ? వారం రోజుల్లో పెళ్ళా ? ఇప్పుడా నాకు చెప్పడం ? ఆ అమ్మాయి ఎలా ఉంటుందో, ఏమిటో ''

''ఆగరా ఆగు ఆ అమ్మాయి ఎలా ఉంటుందా ? ఇదిగో ఈ అబ్బాయి వర్ణించినట్లుంటుంది'' అంటూ రాజేష్ పల్లవికి వ్రాసిన ఉత్తరాలు చూపారు ఆ అమ్మాయిని చూస్తావా ? ఇదిగో ఇలా ఉంటుంది అంటూ రాజేష్, పల్లవి ఉన్న ఫోటో చూపించాడు ఏం ఇంకా జ్ఞాపకం రాలేదా ? నివు ఆమెతో జరిపిన ప్రేమాయణం, ఆ అమ్మాయికి గర్భం వస్తే చేసుకోననడం ఇంకా జ్ఞాపకం రాలేదా ? పల్లవి ఎవరో ?'' అన్నారు ఆవేశంగా

''డాడీ ! నీకు ఎలా ' అన్నాడు తడబడుతూ

''ఏం డాడీరా ! ఒరేయ్ ! ప్రేమించడం గొప్ప కాదురా ! దానిని పెళ్ళివరకూ నిలబెట్టుకోవడం గొప్పరా అది తెలుసుకో ! ఇక నీవేం చెప్పినా, నేను వినదల్చుకోలేదు సరిగ్గా వారం రోజులకి పెళ్ళి జరుగుతుంది ఒకనాడు నేను చేసిన ఇలాంటి తప్పుకే నీవు ఒంటరివాడవు అయ్యావురా ! నాకు ఆనాడు నా తల్లిదండ్రుల వద్దనుంచి ఆంక్షలు ఉన్నాయిరా ! కానీ నీకు ? నేను పూర్తిగా సహకరిస్తున్నా ఇంకా ఏంటిరా ఆలోచన ? అదీ నీవు ''కోరుకున్న'' అమ్మాయితోనేగా పెళ్ళి చేసుకొన్నాక అల్లరిపెట్టావో చూస్కో '' అంటూ వెళ్ళిపోయారు

సరిగ్గా వారం రోజులకి రాజేష్, పల్లవిల వివాహం సక్రమంగా జరిగిపోయింది పరంధామయ్యగారు అనుకొన్నారు –

''యవ్వనంలో కొడుకులు చేస్తున్న ఇలాంటి తప్పులకు ప్రతి తండ్రీ కొంచెం ఆలోచించి, జాగ్రత్త తీసుకొంటే, ఆడపిల్ల జీవితం ఇంత నికృష్టం కాకపోను సమాజంలో ఈ అమ్మాయి బ్రతుకు జానకి బ్రతుకులా ముగింపు కాదేదు ' ★

## బుద్బుదానందం

నిగనిగ లూరుతూ
గుసగుస లాడుతూ
గుండ్రంగా
అందంగా
హాయిగా తేలిపోయే
బుడగను నేను
ఆనందమే నా
డెందమైన
ఈ అరక్షణం
నాకు చాలు !

* * *

గుండె ఉగ్గబట్టుకొని
గుబులు గూడుకట్టుకొని
ఆత్రంగా
అసూయగా
నా వంకే
చూసే నీవు
యుగాంతం దాకా
జగమంతా
ఏలు !

— భండారు పర్వతాలరావు